No. of Printed Pages : 7

**6812**

Register Number | | | | | | | |

# Language – Part I – TELUGU – Paper II

(Grammar, Composition and Non-detailed Text)

Time Allowed : 2½ Hours ] [ Maximum Marks : 100

**గమనిక :** (1) ప్రశ్న పత్రిక ముద్రణము సరిగ్గా ఉన్నదా అని చూడుము. ముద్రణలో ఏదేని కొరత ఉన్నప్పుడు వెంటనే మీ గది విచారకునికి తెలియజేయుము.

(2) రాయడానికి మరియు అండర్‌లైన్ చేయడానికి నీలం లేదా నలుపు రంగు సిరా మాత్రమే ఉపయోగించండి. చిత్రపటాలకు పెన్సిల్ ఉపయోగించండి.

**I.** ఈ క్రింది వానికి **సరైన** సమాధానాలను ఎంచుకొండి. **20x1=20**

Choose the **correct** answer from the following options :

**1.** సీత రాముని చూచెను.

పై వాక్యమునందు <u>సీత</u> అనునది ఏ లింగము

(అ) స్త్రీ లింగం (ఆ) పుంలింగం (ఇ) నపుంసకలింగం

**2.** ఆరుద్ర మహా గొప్ప రచయిత :

పై వాక్యమునందు గొప్ప అనునది

(అ) విశేషణము (ఆ) నామవాచకము (ఇ) సర్వనామము

**3.** సి.పి. బ్రౌన్‌కు జాతీయ బహుమతి లభించెను.

పై వాక్యమునందు లభించెను అనునది

(అ) భూతకాలము (ఆ) వర్తమాన కాలము (ఇ) భవిష్యత్ కాలము

**4.** ఆమె పాట పాడెను.

పై వాక్యమునందు "ఆమె" అనునది

(అ) నామవాచకము (ఆ) విశేషణము (ఇ) సర్వనామము

[ Turn over

5. మా ఇంటిలో బంగారము ఎక్కువుగావున్నది.

పై వాక్యమునందు బంగారము అనునది

(అ) బహువచనము (ఆ) నిత్యైక వచనము (ఇ) ఏకవచనము

6. వలనన్, పంటిన్, పట్టి, అనునది

(అ) సప్తమీ విభక్తి (ఆ) తృతీయా విభక్తి (ఇ) పంచమీ విభక్తి

7. తీ, ఆ, కా, వ – అనువానిలో హ్రస్వాక్షరమేది ?

8. రా, మ, స, న – అనువానిలో దీర్ఘాక్షరమేది ?

9. ఎ, ప, ర, వ – అనువానిలో అచ్చు ఏది ?

10. ఈ, ర్మ, క్క, న్న – అనువానిలో సంయుక్తాక్షరమేది ?

11. మ్మ, ష్ల, ర్క, య – అనువానిలో ద్విత్వాక్షరమేది ?

12. ని, స, చ, మి, ర – అనువానిలో పరుషాక్షరమేది ?

13. "ప" వర్గమును వ్రాయుము.

14. కష్ణుని బార్యాలు సుభద్రతో మాట్లాడిరి.

పై వాక్యమునందలి "అక్షర దోషములను" సరి చేసి వ్రాయుము.

15. సజ్జనుడు దుర్జనుడుతో కలవడం వల్ల దుర్జనుడుకి మంచి గుణాలు వచ్చాయి.

(పై వాక్యమును వ్యతిరేకార్థము వచ్చునట్లుగా వ్రాయుము)

దిగువ వాటిని జతపరచుము :

Match the following :

**16.** ఉభయాక్షరములు – అ, ఇ, ఉ

**17.** సరళములు – ఎ, ఓ, ఆర్

**18.** గుణములు – ం, ఁ, ః

**19.** సంయుక్తాక్షరములు – గ, జ, డ, బ లు

**20.** హ్రస్వములు – న్మ, ర్మ

**II.** (అ) దిగువ ప్రశ్నలకు సమాధానమివ్వండి : **3x2=6**

Write the answer of the following questions :

**21.** అన్యదేశ్యము (లేదా) వక్రతమము

**22.** సంధి (లేదా) గ్రామ్యము

**23.** సంయుక్తాక్షరము (లేదా) దిత్వాక్షరము

(ఆ) దిగువ వాటికి సమాధానమివ్వండి : **2x2=4**

Answer the following :

**24.** నేను రాసే కొత్త విధనానికి సంపద ఇదే నా కవిత్వానికి ప్రాణం

(విరామ చిహ్నములను వ్రాయండి)

**25.** బతుకడమే కట్టమై చావడం కోసం నూతినో, గోతినో వెతుక్కునేవాళ్ళు

(గ్రామ్యము సరిచేసి వ్రాయుము)

**III.** దిగువ వాటికి సంక్షిప్త సమాధానమివ్వండి. **2x4=8**

Write briefly of the following questions :

**26.** సమాపక క్రియ అనగానేమి ?

**లేదా**

నిత్యబహువచనాలు అనగానేమి ?

**27.** కాలములెన్ని అవి ఏవి ?

**లేదా**

తద్భవము అనగానేమి ?

**IV.** (అ) దిగువ వాటిలో **ఏదేని ఒకదానికి** సమాధానం ఇవ్వండి. **1x5=5**

Write the answer **any one** of the following questions.

**28.** మత్తేభం పద్య లక్షణమును వ్రాయండి.

**29.** రూపకాలంకారము ఉదాహరణలతో వివరింపుము.

(ఆ) **30.** సంభాషణ రచన : **5x1=5**

Complete the dialogue :

(లక్ష్మి - గ్రుడ్డివానికి మధ్య)

లక్ష్మి : ఓ గ్రుడ్డివాడా నీ పేరేమి ? ఊరేమి ?

గ్రుడ్డి : ______________________________

లక్ష్మి : ఇంటి దగ్గర నీ కెవరెవరు బంధువులు కలరు ?

గ్రుడ్డి : ______________________________

లక్ష్మి : నీ పిల్లలు భార్య నిత్యము దేనివలన కడుపు నింపుకొనెదరు ?

గ్రుడ్డి : ______________________________

లక్ష్మి : నీకు ఇద్దరు కుమారులు కలిగియు బిచ్చమెత్తుట ఎందుకు ?

గ్రుడ్డి : ______________________________

లక్ష్మి : అయితే నీవా వస్తువులమట్టుకు సంపాదించెదవా ?

గ్రుడ్డి : ______________________________

(ఇ) **31.** దిగువ ఇవ్వబడిన గద్యభాగాన్ని చదివి ఖాళీలు పూరించండి. **5x1=5**

Read the given prose and fill in the blanks :

పిట్టలు కొట్టేవాడు వస్తున్నాడని పక్షులన్నీ తెలుసుకున్నాయి. కొన్ని పక్షులు భయంతో లేచిపోయినై. వాటిల్లో ఎక్కువ మోగపక్షులే! మిగిలినవి పిల్లలులేని ఆడపక్షులు, పిల్లలున్న ఆడపక్షులు, పిల్లలను విడిచి వెళ్ళలేక బయటకు కనబడకుండా గూళ్ళల్లోనే కూర్చున్నాయి. పిల్లలను దగ్గరకు జేర్చుకొని, ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని కూర్చున్నాయి! పిట్టలు పట్టేవాడికి గూటిని పొడిచే ఆచారం వున్నదని వాటికి తెలుసు.

**ప్రశ్నలు :**

1. పక్షులు ఎవరు వస్తున్నారని తెలుసుకొన్నాయి ?
2. పక్షులలో ఎక్కువగా ఏ పక్షులువున్నాయి ?
3. ఆడపక్షులు ఎందుకు వెళ్ళలేక పోయినాయి ?
4. పిట్టలు పట్టేవాడికి కనపడకుండా ఆడపక్షులు ఎక్కడ కూర్చున్నాయి ?
5. పిట్టలు పట్టేవాడికి దేనిని పొడిచే ఆచారం వుంది ?

(ఈ) దిగువ వాటిలో **ఏదేని ఒకదానికి పది** పంక్తుల్లో సమాధానం ఇవ్వండి. **1x5=5**

Answer **any one** of the following questions not exceeding **10** lines.

**32.** ముత్తు వ్యక్తిత్వం ఎలాంటిది ?

**33.** గోపాల్రావు ఎలా పరివర్తన చెందాడు ?

**34.** బాబాయి పాత్రను రచయిత ఎలా చిత్రించాడు ?

V. 35. దిగువ ఇవ్వబడిన గద్యభాగాన్ని చదివి ప్రశ్నలకు సమాధానం రాయండి. 5x1=5

Read the given prose and answer the following questions :

శిథిలత్వం అనేది భారతదేశంలో కూడా నిండిపోయి ఉంది. ప్రజలను సామ్రాజ్యవాదులు లొంగదీసుకొన్నారు. వారిని దోచుకొన్నారు. వారి గౌరవం మంటగలిసిపోయింది. తమ సామర్థ్యాన్ని, ఆత్మగౌరవాన్ని గురించి ఆలోచించే శక్తి కోల్పోయారు. ఐక్యత అసలే లేదు. కులం, మతం పేర అవమానకరమయిన కట్టుబాట్లకు లోనయ్యారు. తమ జీవితాలపై అధీనత కోల్పోయారు. ప్రజలు తమ దుర్భర జీవితాన్ని గుర్తించి, దాని నుండి విముక్తులవడానికి పెరియార్ తన బోధనలను, శ్రమను వెచ్చించారు.

**ప్రశ్నలు :**

1. భారతదేశంలో ఏమి నిండి పోయింది ?
2. ప్రజలను ఎవరు లొంగదీసుకొన్నారు ?
3. ప్రజలు ఏయే కట్టుబాట్లకు లోనయ్యారు ?
4. ప్రజలలో ఏమ్ లేదని పెరియార్ బాధపడ్డారు ?
5. పెరియార్ తన బోధనలను, శ్రమను దేని కోసం వెచ్చించాడు ?

36. మీ మాతృభాషలోకి అనువదించుము. 3+2=5

Translate into your mother tongue :

More people live in village than towns and cities in our country. But many of the villagers are poor. They live in mud houses. People do not get water to drink. Government authorities have started a country wide plan to provide drinking water to all villagers.

1. Knowledge is power
2. All that glitters is not gold.

**VI.** (అ) దిగువ పేర్కొన్న లేఖల్లో **ఏదేని ఒకటి** వ్రాయండి. **1x8=8**

Write a letter on **any one** of the following :

**37.** నీవు మీ పాఠశాలలో జరుపుకొన్న వార్షికోత్సవమును గురించి మీ మిత్రునికి ఒక లేఖ వ్రాయుము.

**38.** మీ పాఠశాలలో జరుపుకొన్న స్వాతంత్ర్య దినోత్సవమును గురించి మీ తండ్రిగారికి ఒక లేఖ వ్రాయుము.

(ఆ) దిగువ వాటిలో **ఏదేని ఒకదానిని** గురించి **20** పంక్తులకు మించకుండా వ్రాయండి. **1x8=8**

Write a note on **any one** of the following **not** exceeding **20** lines.

**39.** విద్యార్థుల క్రమశిక్షణ

**40.** సంగణకము

**VII.** క్రింది వాటిలో **రెండింటికి** ఉపవాచకము ఆధారంగా **ఇరువది** పంక్తులకు మించక వ్యాసము వ్రాయుము.
Write an essay on **any two** of the following **not** exceeding **20** lines each (Questions based on Non-detail) : **2x8=16**

**41.** అంపకాలు

**42.** బొండు మల్లెలు

**43.** సత్పాత్రదానం

**44.** దిద్దుబాటు

- o 0 o -